వెళ్లిరా వినాయకా..



నిమజ్జనానికి తరలుతున్న కొత్తపేటలోని భారీ గణనాథుడు

సింగరాయకొండ: పాకల సముద్ర తీరంలో శనివారం వినాయక నిమజ్జనాలు కోలాహలంగా సాగాయి. సింగరాయకొండ మండలంతోపాటు చుట్టుపక్కల మండలాల నుంచి విగ్రహాలు భారీగా తరలివచ్చాయి. విగ్రహాల వెంట పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు సముద్ర స్నానాలు ఆచరించారు. తీరంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సీఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కనిగిరి రూరల్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు చోట్ల కొలువై ఉన్న గణపతి విగ్రహాలకు ఆదివారం విశిష్ట పూజలు జరిగాయి. పట్టణంలోని కొత్తపేటలో కొలువైన భారీ గణేశ్ విగ్రహ నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. విగ్రహ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కోలాట ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. తప్పెట్ల తాళాలతో .. జై గణేశ్.. జై జై గణేశ్, గణపతి బొప్ప మోరియా నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరెడ్డి, కౌన్సిలర్ పులి విజయలక్ష్మీ, పులి శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్‌లు నాగేంద్రరెడ్డి, నాగేంద్ర, పార్టీ పీసీపల్లి మండల అధ్యక్షుడు జి.బొర్రారెడ్డి, చిలకల శివరామిరెడ్డి, స్థానిక పార్టీ నాయకులు వినాయకునికి విశిష్ట పూజలు చేశారు. డీఎస్పీ రత్నాకర రామరాజు పర్యవేక్షణలో సీఐ ఎస్ శివరామకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఎస్సై దాసరి ప్రసాద్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.







పాకల తీరంలో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న విగ్రహాలు



గణనాథుడికి వీడ్కోలు చెబుతున్న భక్తులు



నిమజ్జనోత్సవంలో కోలాట ప్రదర్శనలు

క్లుప్తంగా

భైరవకోనలో వినాయక నవరాత్రి పూజలు



భైరవకోనలో వినాయక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనం వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సిద్ధి వినాయక స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట స్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం తదుపరి 21 రకాల పత్రి, పూలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం తనిఖీ



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఈఓపీఆర్డీ

గుడ్లూరు: మండలంలోని తెట్టు ఎంపీపీ పాఠశాలలో వయోజనలు రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓపీఆర్డీ మాట్లాడుతూ వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో అక్షర చైతన్యం -2 కింద నిరక్షరాస్యులైన వయోజనులకు చదువు నేర్పించి అక్షరాస్యులను చేయడానికి శిక్షణ ఇస్తున్నామన్నారు. వారు నేర్చుకున్న అక్షరాలపై పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఇషా ఉన్నారు.

వయోజనులకు పరీక్షలు



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఉలవపాడు: మండల పరిధిలో వయోజనులకు అక్షర చైతన్యం-2 లో భాగంగా పరీక్షలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని 16 సచివాలయాల పరిధిలోని 52 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. వీరేపల్లిలోని పరీక్షా కేంద్రాన్ని ఏపీఓఎస్ఎస్ రాష్ట్ర పరిశీలకుడు నరసింహారావు, ఒంగోలు డీడీ వెంకటేశ్వరరావు పరిశీలించారు. పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ చెంచమ్మ పర్యవేక్షించారు. సచివాలయ సిబ్బంది ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారు. ఎంఈఓలు ప్రసాదరావు, రమణయ్యల ఆధ్వర్యంలో పరీక్షలు జరిపారు.

మండలంలో భారీ వర్షం



వేములపాడు పొలాల్లో నిలిచిన వర్షం నీరు

హనుమంతునిపాడు: మండలంలో ఆదివారం కుంభ వర్షం కురిసింది. ఈ వర్షానికి కుంటలకు, వంకలోకి, చెక్‌డ్యాంలకు నీరు చేరింది. వేములపాడు, గాయం వారిపల్లి, మహమ్మదాపురం, నందనవనం, కూటాగుండ్ల, తురకపల్లి, దొడ్డిచింతల, ముప్పాళ్లపాడు, హనుమంతునిపాడ, దాసరిపల్లి, కొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, గొల్లపల్లి, వాలిచర్ల తదితర గ్రామాల్లో కుంభ వర్షం కురిసింది. పొలాల మీద నిలిచిన వర్షం నీరు కుంటలను తలపిస్తున్నాయి. సాగు చేసిన మిరప, పండ్ల తోటలు, నిమ్మతోటలకు, సామాజిక వనాలు ఈ వర్షం మేలు చేసింది. మినుము సాగుకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా మహా నివేదన, గోపూజ



మహానివేదనతో ప్రదక్షిణోత్సవంలో ఈఓ, కమిటీ సభ్యులు, భక్తులు



గోపూజలో పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహానివేదన, గోపూజ కార్యక్రమం రుత్వికులు మంకాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ముందుగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి అభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి గర్భాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయంచుట్టూ నైవేద్యంతో ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ జి.రమణారెడ్డి, కమిటీ సభ్యులు మంచికంటి మధుసూదనరావు, జిలకర నారాయణమూర్తి భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యంగా అభివృద్ధిపథం వైపు పయనించాలి



క్షతగాత్రునికి ఆర్థికసాయం నగదు అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు



కార్యవర్గ సభ్యులతో జిల్లా అధ్యక్షులు, సంఘం నాయకులు

సీఎస్‌పురం (పామూరు): విశ్వబ్రాహ్మణ సోదరులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలు పరిష్కరించుకుని అభివృద్ధి పథం వైపు పయనించాలని ప్రకాశంజిల్లా విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆదివారం విశ్వబ్రాహ్మణసంఘ మండల అధ్యక్షుడు వడ్లమాని నారాయణ అధ్యక్షతన సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి మాట్లాడుతూ సాంప్రదాయ కుల చేతివృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ కౌలశ్య యువజన పథకంలో పావలా వడ్డీకే మొదటి విడత రూ.లక్ష, రెండవ విడత రూ..2 లక్షలు ఇచ్చేందుకు కేంద్రప్రభుత్వం సంసిద్ధంగా ఉందని, అర్హులైన విశ్వబ్రాహ్మణులు కామన్ సర్వీస్ సెంటర్స్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీసీపల్లి ఎంఈఓ రాచగుళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతవిద్యనభ్యసించి సామాజిక మార్పుకోసం కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగంచేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈసందర్భంగా డీజీపేటకు చెందిన వ్యక్తి ప్రమాదంలో కాలుదెబ్బతిని ఆపరేషన్ చేయించుకోగా ఆయనను పరామర్శించి రూ.27 వేల ఆర్థికసాయం అందించారు. అనంతరం కార్యకర్గ సమావేశంలో తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి పి.బ్రహ్మానందం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినుకొండ శ్యామల మల్లికార్జున, జిల్లా కార్యదర్శి యస్.మాల్యాద్రి, పి.బాలబ్రహ్మాచారి, యస్.శ్రీనివాసాచారి, వి.కార్తీక్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సేవాహిత కార్యక్రమాలు అభినందనీయం



మెమొంటో ఇస్తున్న ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్

కనిగిరి రూరల్: మానవతా సంస్థ ఆధ్వర్యంలో సేవాహిత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు అన్నారు. స్థానిక విజేత జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఏషియన్ వ్యాస్క్యులర్ హాస్పిటల్ వారిచే ఉచిత రక్తనాళ పరీక్షల శిబిరం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సోమచారి వైద్య సేవలు అందించారు. రూ. 4వేలు చేసే కలర్‌డ్రాప్లర్ టెస్ట్‌ను సుమారు 100 మందికి ఉచితంగా నిర్వహించినట్లు కమిటీ వారు తెలిపారు. అనంతరం ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు, మానవతా సంస్థ అధ్యక్షుడు గుత్తి శ్రీధర్, కమిటీ సభ్యులు డాక్టర్ సోమాచారిని మెమొంటోతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ సభ్యులు సోమిశెట్టి శ్రీనివాసులు, తాళ్లూరు వెంకటేశ్వర్లు, వాగిచర్ల వెంకటేశ్వర్లు, మారెళ్ల ఉమాకాంత్, మాంటిస్సోరి పిచ్చిరెడ్డి, సూరే రామకృష్ణా, కనమర్లపూడి లక్ష్మీ మోహన్, పసుపులేటి అరుణోదర్, ఎస్కే షరీఫ్, పర్వీన్, రమ్య, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.22 లక్షలు పలికిన లడ్డూ ప్రసాదం

కనిగిరి రూరల్: పట్టణంలోని కొత్తపేటలో వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా జరిగిన రెండు లడ్డు ప్రసాదంలు భారీ వేలం పలికాయి. ఆదివారం రాత్రి జరిగిన లడ్డు వేలం పాటలో పెద్ద లడ్డును రూ.1.22 లక్షలకు జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి పాడుకున్నారు. రెండో లడ్డును రూ.60 వేలకు బాపతి కౌసిక్ రెడ్డి పాడుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మండలంలోని ఏరువారిపల్లిలో కొలువైన వినాయక విగ్రహం వద్ద ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక పూజల్లో సర్పంచ్ దమ్ము వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ వీరం రెడ్డి బ్రహ్మారెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

కనిగిరి రూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసీన్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ ఆదివారం మున్సిపల్ కార్మికులు నిరసన, మానవహారం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్‌రెడ్డి, ఏఐటీయూసి నియోజకవర్గ అధ్యక్షుడు జీ బాలిరెడ్డి, నాయకులు ఆలూరి కోటయ్య, అశోక్, మస్తాన్, సుబ్రహ్మణ్యం, చింతంగుంట్ల రవి, సుధాకర్, రత్తయ్య, పవన్, రహిమాన్, వినోద్, మధు, ఐజక్, తిరుపతయ్య, ఇమాం, తదితరులు పాల్గొన్నారు.

30లోగా ఇంటర్ ప్రైవేట్ విద్యార్థులు ఫీజు చెల్లించాలి

మార్కాపురం టౌన్: ఇంటర్మీడియెట్ ఫెయిలైన విద్యార్థులు ఈనెల 30 తేదీలోగా ఫీజు చెల్లించాలని స్థానిక సాధనా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఫెయిలైన విద్యార్థులు 30వ తేదీలోగా ఫీజు చెల్లిస్తేనే 2024 మార్చిలో పబ్లిక్ పరీక్షలకు అర్హులవుతారని స్పష్టం చేశారు. సాధారణంగా ఇప్పటి వరకు రెగ్యులర్ విద్యార్థులతోపాటు ప్రైవేట్ విద్యార్థులకు కలిపి ఒకే తేదీని నిర్ణయించేవారని, ఈ ఏడాది నుంచి విడివిడిగా ఫీజు చెల్లించాలని ఆదేశాలు వచ్చాయని, విద్యార్థులు గమనించాలని సూచించారు.

పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయం కిక్కిరిసింది. అభిషేకాల అనంతరం అమ్మవారి మూలవిరాట్‌ను అర్చకుడు శ్రీనివాసశర్మ ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కుంకుమ పూజ, గోత్ర నామార్చనలు చేశారు. ఆలయ ఈఓ రావెళ్ల శివశంకర్, దేవస్థానం చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

ఆరాధనోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఆరాధనోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పామూరు: మండలంలోని అనుమునిగిరి శివరామ బ్రహ్మేంద్రస్వామి క్షేత్రంలో అక్టోబర్ 8వ తేదీ ఆదివారం భాద్రపద బహుళ దశమి రోజున శివ రామ బ్రహ్మేంద్రస్వామి 128వ ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ మఠాధిపతి శివ రామ దీక్షితులు తెలిపారు. ఆదివారం ఆలయంలో ఆరాధనోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆయన దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరాధనోత్సవం సందర్భంగా స్వామికి ఉదయం 4 గంటల నుంచి సుప్రభాతసేవ, కలశతీర్థం, స్వామికి రుద్రాభిషేకం, సహస్ర నామార్చనలు, 9 గంటల నుంచి మహాపుష్పయాగం, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, రాత్రి 8 గంటలకు అన్నదానం అనంతరం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక క్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణసంఘం మండల అధ్యక్షుడు నొస్సం నాగేంద్రాచారి, పెరమన బాలాచారి, వినుకొండ సురేష్‌బాబు, పెనువర్తి రాజా, చంద్రశేఖర్, సుఖేష్ ఆచారి, తండాయి క్రిష్ణాచారి పాల్గొన్నారు.

ముమ్మరంగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే



దర్శవరంలోని ఓ నివాసంలో రోగికి రక్త పరీక్ష చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ సంధ్య



చాగల్లులో ఇంటి వద్దకు వెళ్లి వైద్యపరీక్షల

మద్రిపూడి/జరుగుమల్లి: కొండపి నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే ముమ్మరంగా సాగుతోంది. ఆదివారం మద్రిపూడి మండలంలోని ధర్మవరం, వెంకటకృష్ణాపురం గ్రామాల్లో మద్రిపూడి పీహెచ్‌సీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య వివరాలను యాప్‌లో నమోదు చేశారు. అలాగే జరుగుమల్లి పీహెచ్‌సీ పరిధిలోని దావగూడూరు, చిరికూరపాడు, నందనవనం, తూమాడు గ్రామాల్లో డాక్టర్ సర్వస్వతి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. బీపీ, రక్త పరీక్షలు, నేత్ర పరీక్షలు చేశారు. నాలుగు గ్రామాల్లో 750 నివాసాలను సర్వే చేసి వివరాలు యాప్‌లో నమోదు చేసినట్లు డాక్టర్ సరస్వతి తెలిపారు. సీహెచ్‌ఓ వెంటటేశ్వర్లు, ఏఎన్ఎం తేజ, ఎంఎల్‌హెచ్‌పీ లిఖిత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పరీక్షలు

ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లులో ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా చాగల్లులో ఆదివారం అంబేడ్కర్‌నగర్‌లో వైద్య పరీక్షలు చేశారు. ఇంటి వద్దకు వెళ్లి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వారి వద్ద నుంచి ఆరోగ్య వివరాలు సేకరించారు. చాకిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యాధికారి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ .కార్యకర్తలు, అంగన్‌వాడీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మంత్రి సురేష్ నిధులతో అభివృద్ధి పనులు

పెద్దదోర్నాల: గ్రామంలో డ్రైనేజీ సమస్యలున్నాయని, పెద్ద బొమ్మలాపురం తూర్పు పల్లెలో నీటి ఎద్దడి ఉందంటూ స్థానిక నేతలు ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ స్పందించారు. తన సొంత నిధులను కేటాయించి చిన్నదోర్నాలలోవారం రోజుల పాటు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించడంతో ఆదివారం నుంచి ప్రారంభించారు. గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు సీహెచ్ వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్ జంకె సుబ్బారెడ్డి, సీహెచ్, సుబ్బారెడ్డి, గుండారెడ్డి రామిరెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రటరీ సునీత గ్రామంలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి గ్రామంలోని మురికి కాలువల్లో పూడికను తీసే పనులను చేపట్టారు. అలాగే తూర్పుపల్లెలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు అమిరెడ్డి రామిరెడ్డి విజ్ఞప్తి మేరకు సొంత నిధులతో మంచినీటి బోరును వేయించారు.

'మానవతా' నూతన కార్యవర్గం ఎన్నిక

పొదిలి: మానవత స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. తొలి సమావేశాన్ని ఆదివారం స్థానిక వెలిశెట్టి వెంకటేశ్వర్లు(శ్రావణి) అతిథి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. నాలుగు విభాగాల కమిటీలను సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

డైరెక్టర్స్ బోర్డు

ముప్పల పార్థసారథి(చైర్మన్), షేక్.నూర్జహాన్(వైస్ చైర్‌పర్సన్), కె.యల్లమందారెడ్డి(కన్వీనర్)

డైరెక్టర్స్ విభాగం

గునుపూడి చెంచు సుబ్బారావు, కాటూరి వెంకట నారాయణబాబు, వెలిశెట్టి వెంకటేశ్వర్లు, యక్కలి శేషగిరిరావు, యర్రం వెంకటరెడ్డి, వరికుంట్ల అనిల్

కార్యనిర్వాహక కమిటీ

కల్లం వెంకట సుబ్బారెడ్డి(అధ్యక్షుడు), బండి అశోక్(ఉపాధ్యక్షుడు), తానికొండ వెంకటరావు(కార్యదర్శి), భూమా సుమంత్(జాయింట్ సెక్రటరీ), సోమిశెట్టి చిరంజీవి(ట్రెజరర్), టీవీ రెడ్డి(ఎడ్యుకేటర్), గూడూరి వినోద్(హెల్త్), మేడా నరసింహారావు(ఎమర్జెన్సీ)